షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక


1St Year — Happy Work Anniversary.

Good for Health — Best for Readers — THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 123 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 17 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 123 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 17 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# ఊపిరి పోసుకున్న అమరావతి





- ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...
- సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం
- అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు
- రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో
- జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు ఒప్పందం

**అమరావతి**

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది. కూటమి ప్రభుత్వంతో అమరావతి అభివృద్ధి పరుగు పెడుతోంది. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర రాజధాని ఊపిరి పీల్చుకుంటోంది. ప్రతిష్టాత్మక హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కబోతోంది. - మిగతా3లో



## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు


- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు

**అమరావతి**

జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ, అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. - మిగతా3లో

## అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం

- తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు
- అమరజీవి నివాసాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతాం
- ఆయన స్వగ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్
- పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు
- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం.. సీఎం చంద్రబాబు వెల్లడి
- 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న ఏపీ సీఎం
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన



**అమరావతి**

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతి నాటికి ఈ విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమరావతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం - మిగతా3లో



## శాంతి వైపే భారత్ అడుగులు

- వైరం ఎప్పటికీ కోరదు..
- భారతదేశం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం దాని మాట వింటుంది
- ఇది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన భూమి
- ప్రకృతితో లేదా ప్రపంచ దేశాలతో భారతదేశం ఎప్పుడూ ఎలాంటి వైరాన్ని కోరుకోదు
- ప్రకృతితో లేదా దేశాల మధ్య కలహాలు కోరుకోం
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు




## హైపర్‌లూప్ 'పాడ్'.. అరగంటలో 350 కిలోమీటర్ల ప్రయాణం

- ఆసియాలో అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ (410 మీ) త్వరలో అందుబాటులోకి
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సహాయంతో అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ ట్యూబ్
- 'భారత్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ అవుతుంది.

## పార్టీ కమిటీలను వెంటనే పూర్తి చేయాలి

- ఏ నియోజకవర్గంలో కూడా జాప్యం జరగకూడదు
- జనరల్ సెక్రెటరీలు, రీజనల్ కోఆర్డినేటర్లు, కేంద్ర కార్యాలయం నుంచి ఇంఛార్జ్‌లు అందరూ అందుబాటులో ఉంటారు
- కమిటీల విషయంలో జాప్యం జరగడానికి వీల్లేదని జగన్ చెప్పారు
- కమిటీల పై సీరియస్ గా దృష్టిపెట్టాలి



**తాడేపల్లి**

ప్రతీ నియోజకవర్గంలోనూ వైఎస్సార్‌సీపీ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, రీజనల్ కోఆర్డినేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, ఇతర ముఖ్యనేతలు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కమిటీల విషయంలో ఎటువంటి జాప్యం జరగకూడదని సజ్జల ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం జనరల్ సెక్రెటరీలు, రీజనల్ కో ఆర్డినేటర్లు, కేంద్ర కార్యాలయం నుంచి ఇంచార్జులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. కమిటీల విషయంలో జాప్యం జరగడానికి వీల్లేదని ఇప్పటికే వైఎ?స్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ స్పష్టం చేసిన సంగతిని సజ్జల ఈ సందర్భంగా గుర్తు చేశారు. కమిటీల ఏర్పాటుపై సీరియస్ గా దృష్టిపెట్టాలని, జిల్లా అధ్యక్షులు వెంటనే వీటిపై స్పందించాలని సజ్జల సూచించారు. ప్రజా పాలనను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష - మిగతా3లో

# అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు త్యాగఫలమే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. జనం కోసం, తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు బతికారు. భూమిపై ఎంతోమంది పుడతారు కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే భాషా ప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. బ్రిటిష్ వారు ప్రజలను ఇబ్బందులు పెట్టి, ఇక్కడి సంపదనంతా వారి దేశానికి తరలించుకుపోయారు. బ్రిటిష్ వారు పాలనా సౌలభ్యం కోసం కొన్ని ప్రెస్సిడెన్సీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రజల్లో ప్రగాఢమైన ఆత్మాభిమానం వచ్చింది. పొట్టి శ్రీరాములు1901 మార్చి 16న మద్రాసులో పుట్టారు. పుట్టింది మద్రాసులోనైనా వారి కుటుంబం మొదట నెల్లూరులోనే ఉంది. ఏ భాష మాట్లాడేవారిని ఆ భాష వారే పాలించుకునే అవకాశం రావాలని పొట్టి శ్రీరాములు కోరుకున్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని పోరాడి ఆత్మార్పణ చేశారు. ఆయన పోరాటం చేసే సమయంలో ప్రజలు పెద్దగా ముందుకురాలేదు. ఆ సమయంలో కేంద్రం కూడా దిగిరాలేదు. అయినా 58 రోజుల పాటు కఠోర దీక్షచేసి 1952 డిసెంబర్ 15న ఆత్మబలిదానం చేశారు. పొట్టిశ్రీరాములు చనిపోయిన తర్వాత ప్రజల్లో ఆగ్రహావేశాలు రేకెత్తాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నామని 1952 డిసెంబర్ 19న పార్లమెంట్‌లో నెహ్రూ ప్రకటించారు. 1953



అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఏడాది మార్చి 25న నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అక్టోబర్ 1న ఆంధ్రరాష్ట్రం స్వపరిపాలనలోకి వచ్చింది. తర్వాత తెలంగాణలో కలిసిపోవడం, మళ్లీ 2014లో రెండు రాష్ట్రాలుగా విడిపోడం జరిగిపోయింది. అందుకే ఆయన ఆత్మబలిదానంను డిసెంబర్ 15ను ఘనంగా నిర్వహించాం.' అని సీఎం అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్‌ను 2047 నాటికి నెంబర్ వన్ గా మార్చాలని పనిచేస్తున్నాం. ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన అభిమానులు, సమాజం ముందుకొచ్చి త్యాగాలను గుర్తు చేసేలా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముందుకొచ్చిన వారిని అభినందిస్తున్నా. ప్రజలు చేసేది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. వ్యక్తుల త్యాగాలు ఒకట్రెండు రోజులు గుర్తుంచుకోవడం కాదు... చరిత్ర ఉన్నంత వరకు గుర్తుంచుకుని భావితరాలకు వారి స్ఫూర్తిని అందించాలి. తెలుగుజాతి కోసం ఏ విధంగా ఆత్మబలిదానం చేశారో చరిత్ర తెలియని వారికి వివరించాలి. పొట్టి శ్రీరాములు పేరును నెల్లూరు జిల్లాకు పెట్టింది మేమే. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి పోసుకున్న అమరావతి..

-మొదటిపేజీ తరువాయి

త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. జగన్ రెడ్డి హయాంలో వైసీపీ ప్రభుత్వం దీన్ని నిలిపివేసింది. రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు కాలయాపన చేసింది. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అయినా.. గాలికి వదిలేసింది. ఫలితంగా అందులో ఫ్లాటులు కొన్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వ రాకతో ప్రాజెక్టుకు ఊపిరి మొదలైంది. ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఎన్‌సీసీ ఈ ప్రాజెక్ట్ 930 కోట్లతో దక్కించుకుంది.

**వైసీపీ నిర్లక్ష్యంతో పెరిగిన వ్యయం..**

జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వ్యయం అమాంతం పెరిగింది. నిర్మాణ ప్రదేశంలో చేరిన నీటిని తోడివేసే కార్యక్రమం జరుగుతోంది. పది రోజుల్లో ఇది పూర్తవుతుందని భావిస్తున్నారు. ఒప్పందం ప్రకారం అన్ని రకాల సదుపాయాలను కల్పించి, డిసెంబర్ 2021 నాటికే స్వాధీనం చేయాల్సి ఉంది. జగన్ రెడ్డి ప్రభుత్వం రాగానే గుత్త సంస్థతో ఒప్పందం రద్దయింది. 654.44 కోట్లతో సీఆర్డీఏ మూడు సార్లు రివర్స్ టెండరింగ్‌కు వెళ్లింది. అయినప్పటికి గుత్తేదారులు ఆసక్తి చూపించలేదు. జాప్యానికి గాను



పరిహారాన్ని వడ్డీతో సహా చెల్లించాలని పలువురు కొనుగోలు దారులు పోరాటానికి దిగారు. ప్రాజెక్టు పూర్తయ్యే కాలం వరకు దీన్ని వర్తింపజేయాలని దాదా

# నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలకి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ



పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది.అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకీ సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో అమరావతిలో పనులు ఆగిపోయాయి. అప్పటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రస్తావన తీసుకురావడంతో రాజధాని నిర్మాణానికి అడుగులు పడలేదు. చివరికి 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో మళ్లీ రాజధానిగా అమరావతినే నిర్ణయించారు. దీంతో అక్కడ పనులు పునఃప్రారంభమయ్యాయి. అమరావతికి పునాది రాయి వేసింది మోదీ అని తర్వాత దశల్లో కూడా ఆయన సహకారం, ఆశీస్సులతోనే నిర్మాణాలు పూర్తి అవుతాయని అసెంబ్లీలోనే ప్రకటించారు. నిర్మాణ పనులకు సంబంధించిన కాంట్రాక్ట సంస్థలకు పనులు అప్పగించే ప్రక్రియకు ఆమోదం తెలపనున్నారు. అనంతరం టెండర్లు దక్కించుకున్న సంస్థలకు పనులు ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. వారికి లెటర్లు పంపిస్తారు. అనంతరం అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి.

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

-మొదటిపేజీ తరువాయి

జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

## ఏపీని ధ్వంసం చేశారు..
## జగన్‌పై మంత్రి రామానాయుడు ఫైర్



**పశ్చిమగోదావరి:** పాలకొల్లు నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులను ఆదివారం మంత్రి రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇరిగేషన్ అత్యవసర పనులకు సీఎం చంద్రబాబు రూ.380 కోట్లు నిధులు మంజూరు చేశారని మంత్రి రామానాయుడు అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా కేంద్రప్రభుత్వ సహకారంతో రూ.95.44 లక్షల కుటుంబాలకు రక్షిత మంచినీరు అందించనున్నామని తెలిపారు. ఏపీని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్వంసం చేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో రాజధాని అమరావతి, పోలవరానికి ఎంతో నష్టం కలిగిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద విధ్వంసకారుడిగా చరిత్రలో జగన్ నిలిచిపోయారని మంత్రి రామానాయుడు ఆరోపించారు.

**కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి: గండి బాబ్జి**

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వంలో ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు, పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి తెలిపారు. పెందుర్తి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఇవాళ(ఆదివారం) గండి బాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడారు. పెందుర్తి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని గండి బాబ్జి చెప్పారు. సీఎం చంద్రబాబు సుదీర్ఘమైన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శమని గండి బాబ్జి చెప్పారు. టీడీపీ హయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరిగిందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి, ఐటీ అభివృద్ధికి చంద్రబాబే కారణమని ఉద్ఘాటించారు. ఇప్పుడు చంద్రబాబు హయాంలోనే నవ్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తుందని గండి బాబ్జి అన్నారు. విశాఖపట్నానికి రైల్వే జోన్, మెట్రో రైల్ సాధించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని.. ఇంకా ఎన్నో ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాం అంతా రాక్షస పాలనేనని..రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారని విమర్శించారు. జగన్ హయాంలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయని మండిపడ్డారు. విజయ సాయి రెడ్డి లాంటి వ్యక్తులు జగన్ కోసం మాట్లాడుతున్నారని చెప్పారు. విజయ సాయిరెడ్డి నిజాలే మాట్లాడుతున్నారు..ఆయనలో పరివర్తన వచ్చిందని గండి బాబ్జి అన్నారు. ఈ నెలలోనే సబ్బవరం, పరవాడలో కూడా టీడీపీ కార్యాలయాలు ప్రారంభం కానున్నాయని గండి బాబ్జి అన్నారు. కూటమి ప్రభుత్వంలో విశాఖపట్నానికి ఐటీ కంపెనీలు, విశాఖ రైల్వే జోన్ వచ్చిందని తెలిపారు. మెట్రో రైల్ ప్రాజెక్ట్ కల సహకారం కానుందని చెప్పుకొచ్చారు. అనకాపల్లి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ. 2 లక్షల కోట్లతో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఎంతోమంది పిల్లలు ఉంటే అంతమందికి మే నెల నుంచి తల్లికి వందనం ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో కూటమి పార్టీల్లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని త్వరలోనే పరిష్కరించుకుంటామని గండి బాబ్జి పేర్కొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం వారిని మోసం చేసింది..
## పెమ్మసాని ఫైర్



**గుంటూరు జిల్లా:** వైసీపీ ప్రభుత్వం పీవీకే నాయుడు మార్కెట్ నిర్మాణం చేస్తామని చెప్పి వ్యాపారులను మోసం చేసిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపణలు చేశారు. ఇవాళ(ఆదివారం) పీవీకే నాయుడు మార్కెట్‌ను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. మార్కెట్లో వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి పెమ్మసాని తెలుసుకున్నారు. త్వరలో పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ నిర్మిస్తామని మాటిచ్చారు. కొత్తగా నిర్మించే మార్కెట్ కాంప్లెక్స్‌లో సుమారు 375 షాపులు తమకు కేటాయించాలని వ్యాపారులు కోరారు. క్రింది భాగంలోని రెండు అంతస్తులు తమకు కేటాయించాలని వ్యాపారులు మంత్రి పెమ్మసానిని కోరారు. తప్పనిసరిగా వారి సమస్యలను కార్పొరేషన్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**యుద్ధ ప్రాతిపదికన మార్కెట్ పనులు: ఎమ్మెల్యే మాధవి**

గత 40 ఏళ్లుగా పీవీకే నాయుడు మార్కెట్‌లో వ్యాపారులు కూగాయల వ్యాపారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. ఈ మార్కెట్ పూర్తిగా దెబ్బతిని కూలే పరిస్థితిలో ఉందని చెప్పారు. నడిబొడ్డున ఉన్న ఈ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మిస్తే నగరానికి తలమానికంగా ఉంటుందని అన్నారు. నగరంలో నాలుగు చోట్ల కూరగాయల వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపిస్తున్నామని తెలిపారు. నూతన మార్కెట్ బిల్డింగ్ నిర్మించేవరకు వారికి కేటాయించిన చోట్ల వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు.

## పార్టీ కమిటీలను వెంటనే పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

స్పందన వచ్చిందని, పార్టీకి సంబంధించి రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం సమిష్టిగా పనిచేసి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశారని సజ్జల అభినందించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అధినేత వైఎస్ జగన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారన్నారు.



షణ్ముఖ వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

ప్రకాశం




## నిర్మమహేశ్వరస్వామిని తాకిన సూర్యకిరణాలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 16)

పొదిలి శ్రీ పార్వతి దేవి సమేత నిర్వామహేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం వింత చోటు చేసుకుంది. ఎన్నడూ లేని విధంగా స్వామివారి శివలింగాన్ని ఉదయం 6.40 గంటలకు సూర్యదేవుని సూర్య కిరణాలు స్పృశించాయని ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య లు తెలిపారు. స్వయంభు శివలింగం అనడానికి ఇదొక నిదర్శనమని భక్తులు విశ్వసిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# నా కుర్చీని టచ్ చేసే దమ్ము నీకు లేదు

జెడ్పీ ఛైర్‌పర్సన్ పదవిని జగన్ నాకు ఇచ్చారు

బూచేపల్లి కుటుంబం పై నీకెందుకంత కక్ష

నీలా అవినీతి సొమ్ములు వసూలు చేసే కుటుంబం మాది కాదు

వైయస్సార్ కుటుంబం పెట్టిన బిక్షతో రాజకీయాలలో పదవులు

ఏ వ్యాపారం చేసి నీకు అంత డబ్బు

ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలి

జిల్లాలోని జెడ్పీటీసీలంతా మా పక్షానే

జనసేన నేత బాలినేని పై జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఫైర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

జడ్పీ చైర్ పర్సన్ కుర్చీని తాకే దమ్ము బాలినేనికి లేదని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి చేసిన (మీరు అనుమతిస్తే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవిని కూడా మార్చేస్తా) అన్న వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ జిల్లాలోని దర్శి నియోజకవర్గంలో 2004లో బూచేపల్లి సుబ్బారెడ్డి ఇండిపెండెంట్ గా గెలిచారన్నారు. ఆ తర్వాత కాలంలో వైయస్సార్ తమ కుటుంబాన్ని పార్టీలోకి ఆహ్వానించి దర్శిలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇచ్చారన్నారు. 2004 నుండి 2024 ఎన్నికల వరకు బూచేపల్లి కుటుంబం గెలవ కూడదనే

## నేటి నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు

జిల్లాలో 183 సెంటర్లు ఏర్పాటు

పరీక్షకు హాజరుకానున్న 29,602 మంది విద్యార్థులు

14,994 మంది బాలురు, 14,608 మంది బాలికలు హాజరు

28,176 మంది ఇంగ్లీష్ మీడియం, 1423 మంది తెలుగు మీడియం

మీడియా సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి కె కిరణ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె కిరణ్ కుమార్ చెప్పారు. ఇందుకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను ఆదివారం విద్యాశాఖ ఏసి శివకుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 183 సెంటర్లను ఏర్పాటు చేసామన్నారు. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు చెప్పారు. వీరిలో బాలురు 14,994 మంది, బాలికలు 14,608 మంది ఉన్నట్లు వివరించారు. విద్యార్థులలో 28176 మంది ఇంగ్లీష్ మీడియం, 1423 మంది తెలుగు మీడియం, మరో ముగ్గురు ఉర్దూ మీడియం వారు ఉన్నట్లు డీఈవో తెలిపారు. గత ఏడాది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేని వంద మంది విద్యార్థులు ఈ సారి పరీక్షలకు హాజరు అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45గం. వరకు జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రంలోకి అనుమతించటానికి 30 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షిందుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, పరీక్షల సామగ్రిని సరఫరా చేయడానికి 12 మంది రూట్ ఆఫీసర్లను నియమించినట్లు వివరించారు. అదే విధంగా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలోనూ మార్చి 17 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది హాజరవుతారని, వీరి కోసం 23 కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి అన్నారు. ఓపెన్ స్కూల్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం కూడా రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాసే కేంద్రంలోనే కొన్ని గదులను కేటాయించినట్లు తెలిపారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పుకార్లను వ్యాప్తి చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో హెచ్చరించారు.

## బాలినేని పెద్ద కమల్ హాసన్

రాజకీయ లబ్ధి కోసమే బాలినేని జనసేనలోకి

బాలినేని నిష్క్రమణతో జిల్లా వైసీపీ పీడా పోయింది

సొంత కష్టంతో, కార్యకర్తల అండతో జగన్ ముఖ్యమంత్రి అయ్యారు

ప్రకాశం జిల్లాలోని జడ్పీటీసీలు నీలా అవకాశవాదులు కారు

బాలినేని ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ నాశనమే

దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

బాలినేని శ్రీనివాసులురెడ్డి కమల్ హాసన్‌ని మించిన నటుడని దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కాకినాడ జనసేన సభలో బాలినేని శ్రీనివాసులురెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి చైనా నుండి ఆదివారం వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీలోకి తాను రాజకీయాలు చేయడానికి రాలేదని, పవన్ కళ్యాణ్‌లా నటించాలని వచ్చానని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. నటనలో బాలినేని కమలహాసన్‌ను మించిన నటుడని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బాలినేని జనసేన పార్టీ కండువా కప్పుకున్నారన్నారు. వైయస్సార్ లేకపోతే జగన్ ముఖ్యమంత్రి అయ్యేవాడు కాదని బాలినేని మాట్లాడటం దుర్మార్గమన్నారు. వైయస్సార్ 2009లో మృతి చెందితే, వైసిపి 2011లో ఆవిర్భవించింది అన్నారు. జగన్మోహన్‌రెడ్డి రెక్కల కష్టంతో, ప్రజల సహకారంతో, పార్టీ సపోర్ట్‌తో 2019లో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. మీ తాతలు, ముత్తాతలు దిగివచ్చినా 2029లో జగన్ తిరిగి ముఖ్యమంత్రి సీటును అధిరోహిస్తారన్నారు. జిల్లాలో వైసిపి కార్యకర్తల నుండి, ఇన్చార్జి నుండి, పార్టీ నాయకులు నుండి డబ్బులు వసూలు చేసింది బాలినేని కాదా అని ప్రశ్నించారు. (తరువాయి 4లో...)




## మాది కక్ష సాధింపుల పార్టీ కాదు

- విచారణ చేసిన తర్వాతే అరెస్టులు -బాలినేనిది జనసేన పార్టీ అంతర్గత విషయం

రాష్ట్ర మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

కూటమి ప్రభుత్వం కక్ష సాధింపుల ప్రభుత్వం కాదని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై విచారణ జరిపి, అవినీతి రుజువైతే వారిపై మాత్రమే చట్టపరిమైన చర్యలు తీసుకుంటుందని సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఒంగోలు లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇటీవల మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు జనసేన పార్టీ అంతర్గత వ్యవహారం అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యల గురించి జనసేన పార్టీలో వారు చర్చించుకుంటారని చెప్పారు. తెలుగుదేశం పార్టీపై బాలినేని చేసిన వ్యాఖ్యలపై మంత్రి స్పందిస్తూ తమ పార్టీ ఎప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుందని, వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటుందన్నారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న అరెస్టులపై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ తాము ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని స్పష్టం చేశారు.

## అమరజీవి ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూమ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, మాల కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్మన్ పి విజయ్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా అధికారులు, పలు సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా (తరువాయి 4లో...)

# అమరజీవి ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలి





శ్రీబాల వీరాంజనేయస్వామి విలేకరులతో మాట్లాడుతూ, షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నేత పొట్టి శ్రీరాములు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అజరామరం అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవా లన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు త్యాగంతో రాష్ట్రం ఏర్పాటైందన్నారు. ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రాభివృద్ధికి కోసం కృషి చేయాలన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ దళితులు హక్కుల సాధన కోసం, స్వాతంత్ర్య పోరాటంలో పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో రాష్ట్రం ఏర్పాటైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే వెంకటేశ్వరరావు, వేమూరి బుజ్జి, తాత ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.





## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 16)

మండల కేంద్రమైన ఉలవపాడులో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల ఆర్యవైశ్య అధ్యక్షులు బాపనపల్లి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పొన్నూరు రామాంజనేయులు, ఉప కార్యదర్శి దివ్యనంద గుప్తా, కమిటీ సభ్యులు వక్కలగడ్డ మణికంఠ, కనమర్లపూడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## నా కుర్చీని టచ్ చేసే దమ్ము నీకు లేదు




తమ నైజం అన్నారు. జడ్పీ చైర్ పర్సన్ సీటు లాక్కునేందుకు మీతో వచ్చే జడ్పీటీసీలు జిల్లాలో ఎవరూ లేరని తెలిపారు. వైసీపీ నుండి గెలుపొందిన 55 మంది జడ్పీటీసీలు తమ వెంట ఉన్నారన్నారు. ఐదు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తనను జడ్పీ చైర్ పర్సన్ సీటు నుండి ఎవరు తొలగించలేరని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు డబ్బంతా జగన్ లాగేసుకున్నాడని ఆరోపిస్తున్న బాలినేనికి, ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలన్నారు. ఏ వ్యాపారాలు చేసి డబ్బు సంపాదించాడో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. జగన్‌కు నీ డబ్బు లాక్కునే అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పేచీల మీద పేచీలు పెట్టి జగన్‌ను ఇబ్బందులకు గురి చేసింది నీవు కాదా అని అన్నారు. ఇప్పటికీ జగన్‌కు 40 శాతం ఓటింగ్ ఉందని, 2029లో మళ్లీ జగన్ ముఖ్యమంత్రి సీటు ఎక్కుతారని జోస్యం చెప్పారు. సంతనూతలపాడు జడ్పిటిసి దుంపా రమణమ్మ మాట్లాడుతూ పార్టీ మారుతూ ప్రతివారికి పార్టీ పై బురద వేయడం ఫ్యాషన్‌గా మారింది అన్నారు. పవన్ కళ్యాణ్ గురించి నీకు ఏం తెలుసని జీవితాంతం జనసేనలో కొనసాగుతానని హామీ ఇస్తున్నావో బాలినేని చెప్పాలన్నారు. కురిచేడు జడ్పిటిసి నాగిరెడ్డి మాట్లాడుతూ జీవితాంతం జగన్‌తో నడుస్తానని హామీ ఇచ్చి అన్ని పదవులు అనుభవించి, ఇప్పుడు జగన్ పై ఆరోపణలు చేయటం బాలినేని సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. త్రిపురాంతకం జడ్పిటిసి బాలినేని జిల్లాలో, అలాగే ఒంగోలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. విజయ సాయిరెడ్డి, బాలినేనిలు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం అన్నారు. మరోసారి జగన్ గురించి అవాకులు, చవాకులు పేలితే బాలినేనిని జిల్లా నుండి తరిమివేస్తామని హెచ్చరించారు. చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి తమపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ముకానివ్వకుండా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవిని కాపాడుకుంటామన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ కు అండగా ప్రతి జడ్పిటిసి ఉంటారని తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రభంజనంలో కూడా వైసీపీ నుండి గెలిచిన 11 మంది ఎమ్మెల్యేలలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా ఒకరని బాలినేని గుర్తుంచుకోవాలన్నారు. 2024 ఎన్నికలలో ఓటమి పాలయ్యింది బాలినేని నే అని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి రమణమ్మ, వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జ్ చుండూరి రవిబాబు, ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### బాలినేని పెద్ద కమల్ హాసన్

బాలినేని పార్టీని వీడటంతో పార్టీకి పట్టిన పీడ వదిలిందని, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలోని జడ్పీటీసీలు నీలా అవకాశవాదులు కాదన్నారు. వాళ్లు ఎల్లవేళలా పార్టీతోనే నడుస్తారని పేర్కొన్నారు. బాలినేని ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ నాశనం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని కార్యకర్తలకు, నాయకులకు అధ్యక్షుడుగా తాను అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## భక్తులకు అన్న ప్రసాదం చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి రథోత్సవం సందర్భంగా నెల్లూరు 6వ డివిజన్ సెట్టిగుంట రోడ్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వైసీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. తొలుత ఏర్పాటు చేసిన స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని చంద్రశేఖర్‌రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రజలు, పార్టీ నేతలు, కార్యకర్తలను చంద్రశేఖర్‌రెడ్డి ని కలుసుకొని వారితో ఆప్యాయంగా మాట్లాడారు.





## ప్రపంచ మానవాళి హితం కోరేదే రంజాన్ పండుగ విశ్వశాంతి కోసం ప్రార్థనలు చేశాం

కూటమి ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు అండగా ఉంది

ఇచ్చిన మాట ప్రకారం ఇమామ్, మౌజన్‌ల జీతాలు విడుదల చేశాం

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

యావత్ ప్రపంచంలోని మానవాళి హితం కోరేదే రంజాన్ పండుగ అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రకటించారు. నెల్లూరు నగరంలోని శిఖరం వారి విధిలో గల జామియా మస్జిద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విశ్వ శాంతి కోసం ప్రార్థనలు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నీ సామాజికవర్గాలను అండగా ఉందని, ఇచ్చిన మాట ప్రకారం ఇమామ్, మాజన్‌ల జీతాలను విడుదల చేశామని అన్నారు. మసీదులు, దర్గా ల వద్ద కావాల్సిన ప్రాథమిక సౌకర్యాలను త్వరితగతిన కల్పిస్తామని అన్నారు. వక్ఫ్ బోర్డ్ ద్వారా ఉచిత విద్య ను అందజేస్తామని, వృత్తి నైపుణ్య శిక్షణ అందజేస్తామని తదనుగుణంగా ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఉపాధి హామీ పథకంలో పేద లబ్ధిదారులను గుర్తించాలి

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

ఉపాధి హామీ పథకంలో పనులను అడగలేని పేద ఎస్టి లబ్ధిదారులను గుర్తించి, వారిని ప్రోత్సహించి పని కల్పించాలని ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. ఆదివారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు పై క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణులకు ఉపాధి కల్పించే ఈ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ ను వేజ్ కాంపోనెంట్‌ను పెంచాలన్నారు. నిర్ణీత వంద రోజుల పని దినాలను కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పించలేదనే మాట రాకుండా అన్నివిధాలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల అభివృద్ధి, గ్రామస్తుల పురోభివృద్ధి ఆయా గ్రామాల ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల చేతిలోనే ఉంటుందన్నారు. వేజ్ కాంపొనెంట్ పెరగకపోతే గ్రామాల అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకోసమే మెటీరియల్ కాంపొనెంట్, వేజ్ కాంపొనెంట్ పెంపును సమర్థంగా అమలు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మెటీరియల్ కాంపొనెంట్ పెంచేందుకు గాను మెటీరియల్ అవసరాన్ని అంచనా వేయడంతో పాటు ప్రతి పనికి అవసరమైన మెటీరియల్ అంచనాలను సరిగ్గా లెక్కించాలన్నారు. మెటీరియల్ సరఫరా సమర్థ వంతంగా నిర్వహించాలని, అలాగే నాణ్యతను కచ్చితంగా పరిశీలించాలన్నారు. మెటీరియల్‌ను తక్కువ ఖర్చులో అందుబాటులో ఉంచేందుకు స్థానిక వనరులను ఉపయోగించుకోవాలన్నారు. అదే విధంగా వేజ్ కాంపొనెంట్ పెంపు కోసం కార్మికుల హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని, పథకం ప్రకారం పనితీరు ఆధారంగా సరైన వేతనం పొందేలా చూడాలని, తాము పొందాల్సిన వేతనం గురించి కార్మికులకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ఆయా పనుల గురించి, పని విధానం గురించి సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా పథకం లబ్ధిదారుల్లో ఎస్సీ, ఎస్టి, బీసీలు తక్కువగా ఉంటున్నారని, నోరు తెరచి అడగలేని పేద ఎస్ టి కుటుంబాల్లోని వారికి ఆధార్ కార్డులు ఇప్పించి, తద్వారా జాబ్ కార్డులు అందజేసేందుకు కృషి చేయాలన్నారు. సాధారణంగా ఎస్టీలు రోజువారి వేతనాలు ఆశిస్తారని, వారికి ఉపాధి హామీ పథకంపై అవగాహన కలిగించి ప్రోత్సహిస్తే ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి సున్నితమైన అంశం గురించి వారికి అర్థమయ్యేరీతిలో వివరించాలన్నారు. వాస్తవంగా పనిలేని వారికి తప్పనిసరిగా ఉపాధి కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో మరింత మెరుగ్గా పనిచేసేందుకు ఇస్తున్నటువంటి శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. శిక్షణనందిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సంచాలకులు వికే షణ్ముఖ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఫామ్ పాండ్స్‌ను తవ్వించుకోవచ్చునని, దీని ద్వారా వర్షపు నీటిని నిల్వచేయడం, నీటి కొరత సమస్యను తగ్గించడం, భూగర్భ జలాల రీఛార్జ్ చేయడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. దాంతో రైతులకు ఏడాది పొడవునా సాగు నీరు అందుతుందన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కోసం స్థానికంగా ఉండే వ్యవసాయ సహాయకుల సేవలను వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ చెల్లింపులు నెలాఖరులోపు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి గోపీచంద్, డ్వామా పిడి గంగా భవాని, డ్వామా ఫైనాన్స్ అధికారి కనకదుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

# బిరియాని రైస్ బ్యాగ్‌లు అందజేత







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

చంద్రయ్యనగర్‌లో ఫ్రెండ్స్ రైస్ ట్రేడర్స్, ప్రో దుగ్గిపోగు కళ్యాణ్ చక్రవర్తి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీ కృష్ణ ఆర్థిక సహాయంతో ప్రారంభించారు. అనంతరం మండవ మురళీ కృష్ణ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా రంజాన్ మాసంలో ఒక్కపొద్దులు ఉండి రంజాన్ పండగను జరుపుకుంటారన్నారు. అనంతరం ఆ డివిజన్‌లోని ముస్లిం సోదరులకు బిరియాని రైస్ బ్యాగ్‌లు అందించారు.ఈ కార్యక్రంలో యువజన విభాగం అధ్యక్షులు బొడ్డపాటి వెంకట్, జనరల్ సెక్రటరీ వేమూరి వెంగయ్య, వేమూరి వెంగలరావు, బచ్చనబోయిన శ్రీనివాసరావు, కార్పొరేటర్ అంబూరి శ్రీనివాసరావు, కార్పొరేటర్ రవితేజ (కిట్టు), కసుకురి అంకర్రాజు, జాకీర్, నాయకులు పాల్గొన్నారు.

# 21న ప్రపంచ కవితా దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) , కళామిత్రమండలి ( తెలుగు లోగిలి) సంస్థల సంయుక్త నిర్వహణలో ఈనెల 21వ తేదీన శుక్రవారం ఉదయం పది గంటలకు స్థానిక జిల్లా గ్రంథాలయంలో "ప్రపంచ కవితా దినోత్సవ వేడుకల్ని" నిర్వహిస్తున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ , కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులు ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి,నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణలు, విశిష్ట అతిథులుగా జిల్లా గ్రంథాలయ ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి,పోతుల పెదవీరనారాయణ,కుర్రా ప్రసాద్ బాబు, ఓరుగంటి ప్రసాద్ , డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, మిడసల మల్లికార్జునరావు,బీరం అరుణ తదితరులు పాల్గొంటారని తెలిపారు.సభానంతరం ఆహ్వాన కమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ అభిమానులు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.


# అమరజీవి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని వైసిపి నాయకులతో కలిసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి.. పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధన కోసం.. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను, నాయకులతో కలిసి చంద్రశేఖర్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీరంగడి రథోత్సవం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

జై రంగా జై జై రంగా నామ స్మరణలతో.... అశేష భక్తుల నీరాజనాలతో.... శోభాయమానంగా సింహపురికే ప్రతిష్టాత్మకమైన శ్రీ తల్పగిరి శ్రీ రంగనాథ రథోత్సవం కార్యక్రమం భక్తులతో కిక్కిరిసింది. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# లోన్లు, ఉద్యోగాలు ఇవ్వద్దని సుప్రీంకోర్టు చెప్పిందా చంద్రబాబు

## ఈడబ్ల్యూఎస్ పేరుతో అగ్రకులాలకు దోచిపెడుతున్న కూటమి ప్రభుత్వం

## దళిత కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ను వర్గీకరించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు పేరుతో, రాష్ట్రంలోని ఎస్సీలకు రుణాలు, ఉద్యోగాలు ఇవ్వకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర కాలయాపన చేస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, వర్గీకరణ అమలు చేసేంతవరకూ, రాష్ట్రంలోని ఎస్సీలకు సబ్సిడీ రుణాలను, ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వొద్దని సుప్రీంకోర్టు ఏమైనా చెప్పిందా చంద్రబాబు గారూ అని సూటిగా ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను రాష్ట్రాలు వర్గీకరించుకోవచ్చని రూలింగ్ ఇచ్చిందని, క్రిమిలేయర్ ఉండాలని చెప్పిందన్నారు. దేశంలోని ఆంధ్ర తెలంగాణ మినహా మరి ఏ ఇతర రాష్ట్రంలోనూ ఎస్సీ , ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించడం లేదన్నారు. మాల వ్యతిరేక మనువాదులు, మాలలపై విషం చిమ్ముతున్నారని, సుప్రీంకోర్టు తీర్పును మాల కులాన్ని అణగదొక్కేందుకు సాధనంగా వాడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏదైనా చట్టం లేదా ఏదైనా జీఓ జారీ చేసినప్పుడు, ఆ చట్టం లేదా ఆ జీఓ ఏ తేదీ నుండి అమలు అవుతుందో పేర్కొంటారన్నారు. కూటమి పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ రిజర్వేషన్ను జిల్లాల వారీగా వర్గీకరిస్తామని ఇచ్చిన హామీని నాగేంద్ర తప్పు పట్టారు. రాజ్యాంగ సవరణ జరగకుండా ఎస్సీ రిజర్వేషన్‌ను జిల్లా యూనిట్‌గా అమలు చేసే అధికారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఇటీవల జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయటం రాజ్యాంగ విరుద్ధమని చెప్పటాన్ని నాగేంద్ర స్వాగతించారు. చంద్రబాబు ఉద్దేశం వర్గీకరణ ఇప్పటికిప్పుడు అమలు చేయాలని కాదని, వర్గీకరణ పేరుతో మాల మాదిగల మధ్య శత్రుత్వాన్ని పెంచటమే కూటమి పార్టీల లక్ష్యమన్నారు. జిల్లా యూనిట్ గా రిజర్వేషన్లను అమలు చేస్తే మాల కులస్తులతో పాటు ఇతర ఎస్సీ కులస్తులు కూడా కోర్టుకు వెళ్లి, రాజ్యాంగ విరుద్ధమైన జిల్లా యూనిట్ రిజర్వేషన్లను అమలు చేయకుండా స్టే తీసుకురావాలనేది కూటమి ప్రభుత్వ వ్యూహం అన్నారు. ఈ వివాదాన్ని సాకుగా చూపి ఎస్సీ కులాలకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలను, ప్రభుత్వ ఉద్యోగాలను కొంతకాలం పాటు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇవేమీ గమనించకుండా, తెలుగుదేశం పార్టీలోని ఎస్సీ కులాల ప్రజాప్రతినిధులు, జాతికి జరుగుతున్న నష్టంపై ప్రశ్నించడం లేదన్నారు. ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే చుట్టకాలి ఇంకోడు ఏడ్చినట్టుగా, వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఉద్యమించకుండా, మాలలు అటెన్షన్ను డైవర్ట్ చేసేందుకు మాల ప్రజాప్రతినిధులు, నాయకులు డైవర్షన్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల నాయకత్వం, వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ రుణాలు లేవన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక కేవలం బీసీలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో అగ్రకులాలకు మాత్రమే రుణాలు ఇస్తున్నారన్నారు. ఎస్సీ ,ఎస్టీలకు రుణాలు ఇవ్వటం లేదన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఆర్ఆర్ రైస్ ఇండస్ట్రీ

## ఆ దేవుడు దయతో వ్యాపార అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్న వేనాటి రాజారెడ్డి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, మార్చి 16)

వ్యాపార రంగంలో గాని, నలుగురికి సహాయం చేసే విధానంలో గాని, తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తున్న వేనాటి రాజారెడ్డి కి ఆ దేవుని దయ, కృప ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ, తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు గ్రామానికి చెందిన వేనాటి రాజారెడ్డి దంపతులు ఆయన కుమారుడు వేనాటి వాసు రెడ్డి దంపతులు కాదలూరు పంచాయతీ కట్టవ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్ఆర్ రైస్ ఇండస్ట్రీస్ ( రైస్ మిల్లు) ఆదివారం 8 నుండి 9 గంటల వ్యవధిలో ప్రారంభించారు. వేనాటి రాజారెడ్డి కుటుంబ సభ్యులతో వేద పండితుల మంత్రోచారణ తో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో, స్నేహితుల సమక్షంలో రైస్ మిల్లు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వేనాటి రామచంద్రారెడ్డి, వేనాటి సతీష్ రెడ్డి, వేనాడు సురేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, తెదేపా తడ మండల అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి, దబ్బల శ్రీమంత్ రెడ్డి, తిరుమూరు సుధాకర్ రెడ్డి, కామిరెడ్డి రమణారెడ్డి ఎన్ఆర్ఐ , వేనాటి జనార్ధన్ రెడ్డి, కామిరెడ్డి పాండురంగారెడ్డి, వేనాటి బాలి రెడ్డి,కాదులూరు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య మరియు సూళ్లూరుపేట తడ ముఖ్య నాయకులు పాల్గొని ఘనంగా ప్రారంభించారు.

# పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

## డీఆర్వో ఉదయభాస్కరరావు

## కలెక్టరేట్‌లో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అసువులు బాసిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కరరావు అన్నారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ ఉదయ భాస్కర్ రావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆధ్యుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన ప్రాణత్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ పొట్టి శ్రీరాములు గారు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా మొదలైన ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారన్నారు. తెలుగు వారందరూ ఉండాలని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చూపిన పోరాటపటిమ, దేశభక్తిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన క్రమంలో, స్వాతంత్ర సంగ్రామంలో అనేకసార్లు శ్రీరాములు గజైలు పాలయ్యారని, అనేక బాధలు, అవమానాలను భరించి మన తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆర్యవైశ్య నాయకుడు బ్రహ్మంగుప్త మాట్లాడుతూ పొట్టి శ్రీరాములుకి భారతరత్న ఇవ్వాలని, ఆయన కాంస్య విగ్రహాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ కార్యాలయ సూపరింటెండెంట్ శ్యాంసుందర్, బిసి సంక్షేమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# పదో తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు




**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపిన జిల్లా ఎస్పీ**
**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
**జిరాక్స్ సెంటర్లు మూసివేత**
**పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు,**
**పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర వ్యక్తులు ఉండరాదు**
**పరీక్ష కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్,**
**ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు**
**మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే**
**విద్య నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకుంటాం**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**

మార్చి 17 నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 183 కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పరిధిలో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం చేయడానికి పోలీస్ శాఖ ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ టీములు ఒంగోలులో ఆర్టిసి బస్టాండ్, నెల్లూరు బస్టాండ్, అంజయ్య రోడ్డు, కర్నూల్ రోడ్డు, మంగమూరు రోడ్డు మరియు పలు సెంటర్ లో ఉంటాయని, అత్యవసర పరీక్షల సమయంలో విద్యార్థులను పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకోని వెళ్ళుటకు సంసిద్ధంగా ఉంటారని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. విద్యార్థులు ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించినందుకు విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఫలితాలతో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, పరీక్ష కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది, వ్యక్తులు గానీ ఉండరాదని అన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడినా, వారికి ఎవరైనా సహకరించిన వారిపై విద్య నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన, విద్యార్థులు పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయంకు వెంటనే డయల్ 100, 112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు.

# శ్రీ పోలేరమ్మ అమ్మవారికి అభిషేకం

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 16)**



మార్కాపురం పొలిమేరలో వెలసిన శ్రీ మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి త్రిమూర్త స్వరూపిణి శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవి ఉగాది ఉత్సవంలో భాగంగా మూడో ఆదివారం సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారికి బ్రహ్మశ్రీ దేవులపల్లి పవన్ కుమార్ శర్మ, అమ్మవారికి బ్రహ్మ ముహూర్త సమయంలో షోడశోపచార పూజ పంచామృత విశేష ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అలంకరణ అమ్మవారికి బాల అష్టోత్తర సహిత బాల సహస్రనామార్చన అనంతరం అమ్మవారికి ధూప ,దీప, మహా నైవేద్య మంగళహారతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ సిబ్బంది వెన్న, శ్రీధర్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించి అమ్మవారికి పొంగళ్లు సమర్పించి అమ్మవారి తీర్థ ప్రసాద స్వీకరించారు.



# వేమిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

## కార్యకర్తలు వేలాదిగా తరలి రావాలి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో 23న ఆదివారం ఉదయం 10.00 గంటలకు ఆత్మకూరు నియోజక వర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయం ఎదురుగా ఉన్న స్టేడియం పక్కన గ్రౌండ్ నందు ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడమైనది. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం కూడా నిర్వహించారు. అనంతరం అందరికీ భోజన వసతి ఏర్పాటు చేశారు. ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులు అందరూ ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొనవలసినదిగా ఆహ్వానిస్తూ ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యులందరికీ సదరు సమాచారం తెలియజేసి, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు రూరల్, అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్ పేట, సంగం, చేజర్ల మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అందరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# మంత్రి డోలాను కలిసిన కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 16)**

కనిగిరి నూతన డీఎస్పీగా సాయి ఈశ్వర్ యశ్వంత్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆదివారం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



# గ్రంథాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 16)**

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రేత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమం నిర్వహించారు. చదవడం - మాకిష్టం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు, అతిథులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శివశక్తి ఫౌండేషన్ ఫ్రిడ్జ్ వితరణ



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 16)**

వినుకొండ ఎన్ఎస్పీ కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కుటుంబ సభ్యులతో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.14,600 విలువగల శాంసంగ్ ఫ్రిడ్జ్ ను విరాళంగా అందించారు. ఆదివారం ఈ మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ ఫ్రిడ్జ్ ను ఆస్పత్రి వైద్యురాలు పర్వీన్ బేగం, ఆరోగ్య సిబ్బందికి ఫౌండేషన్ అందజేశారు. ఆస్పత్రికి ఢిల్లీ నుంచి పర్యవేక్షక బృందాలు వస్తున్న నేపథ్యంలో దాతల సహకారంతో లోటు ఉన్న మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఆస్పత్రి వైద్యురాలు పర్వీన్ చీఫ్ విప్ జీవీని కలసి విషయం తెలపగా వెంటనే ఫ్రిడ్జ్‌ను సమకూర్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆస్పత్రి వైద్యులు సిబ్బంది చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జీవీ లీలావతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పివి సురేష్ బాబు, గట్టుపల్లి శ్రీను, మోటుపల్లి నరసింహారావు, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకి నివాళులు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 16)**

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పెద్ద బస్టాండ్‌లోని గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో ఉన్న పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా ప్రెసిడెంట్ దివ్వెల .కోటేశ్వరరావు, సెక్రెటరీ పి .నాగేశ్వరరావు, ట్రెజరర్ పైడిమర్రి శ్రీనివాసరావు . మహిళా విభాగ్ వైస్ ప్రెసిడెంట్ యాదాల రామలక్ష్మి, ట్రెజరర్ పందిటి.సుజాత ,కార్యవర్గ సభ్యులు కొత్తూరి సుధీర్, పాదర్తి. నారాయణ, సభ్యులు గొల్ల ప్రసాదు, కొప్పరపు నాగరాజు, పందిటి. మురళి, రామారావు, ఇతర సభ్యులు అలాగే గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు. తదుపరి విద్యార్థినులకు బిస్కెట్ ప్యాకెట్, అరటిపండ్లు, పంపిణీ చేశారు.

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం

## నేటి తరానికి మార్గదర్శకం
## నివాళులర్పించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**




ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయములో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ , పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పడమటపల్లిలో గురవయ్య , మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని, ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ కఠోర నిర్ణయంతో 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలను అర్పించారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై అహింసాయుత సత్యాగ్రహం ద్వారా ఆత్మబలిదానం చేసి ప్రత్యేక రాష్ట్రం అవతరణతో పాటు, భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయినాడని, గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించారని, సత్యము, అహింస ఆశయాలతో హరిజనుల ఉద్ధరణకు పాటుపడ్డాడని, అందుకే ఆ మహోన్నత వ్యక్తిని స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆయన జీవితం నేటి తరానికి మార్గదర్శకమై భవ్య భావోన్నత భవిష్య నిర్మాణానికి ప్రేరణ అని, ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఆర్ఐ రమణారెడ్డి, ఏఆర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 16)

మార్కాపురం మండలం నాయుడుపల్లె గ్రామంలో పొందుగుల శ్రీనివాసరెడ్డి, కాశిలాక్ష్మి మరియు పొందుగుల నారాయణరెడ్డి, సుమతిల నూతన గృహప్రవేశ మహోత్సనికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామాసహిత సత్యనారాయణస్వామివారి వ్రతంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే ఆలయాల అభివృద్ధికి కృషి

### వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 16)

మండలంలోని రాజంపల్లి గ్రామం గౌడ్రాలికొండ వద్ద ఉన్న తిరుమలనాథ్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు. అనంతరం ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలోనే ఆలయ అభివృద్ధి పనుల నిర్వహిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెద్దారవీడు మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్ర గుంటల్ల నాగేశ్వరరావు, మిల్లు కొండా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జెడ్డ రవి, తిరిపాలు, బీజేపీ నాయకులు గందే సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 16)

మండల కేంద్రం మద్దులూరు రోడ్డులోని ప్రణతి కంటి హాస్పటల్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు ఒంగోలు కృష్ణా నేత్రాలయ కంటి వైద్యుడు, రిటైర్డ్ ఆర్మీ డాక్టర్ వాకా రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కొండపి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి కంటి సమస్యలతో బాధపడుతున్న 50 మంది హాజరయ్యారు . వచ్చిన వారిలో 15 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు డాక్టర్ వాకా రాజశేఖర్ రెడ్డి . మిగిలిన పేషెంట్లకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం కొండపి ప్రణతి హాస్పటల్ వైద్యుడు కొప్పోలు పవన్ కుమార్ ఏర్పాటు చేశారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 16)

పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఆదివారం ఎస్సై అనుక్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అని తెలిపారు. పరీక్షలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పొన్నలూరు లో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, ఇప్పగుంట ఉన్నత పాఠశాలలో, జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలుగా ఉన్నాయన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను కూడా మూసివేయాలని ఆయన తెలిపారు.

# చెంచులకు ఉచితంగా వైద్య సేవలు మందుల పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 16)

మండలంలోని చెరువు కట్ట సమీపంలో గల చెంచుగూడెం పాఠశాల నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామ సేవ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి భజన గీతాలను ఆలపించారు. ఈ ఉచిత క్యాంపు నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మహిళలకు చెకప్ చేయగా ఫిజీషియన్ గా డాక్టర్ విజయ్ కుమార్, డెంటిస్ట్ గా డాక్టర్ కిరణ్ వైద్య సేవలను అందించి మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ చెంచు గుడాలలో గల ప్రజలకు వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య సూత్రాల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న మీకు వాటిని సద్వినియోగం చేసుకుంటూ మంచి భవిష్యత్తుకు బాసట వేయాలని తెలిపారు. అనంతరం నిత్యం ఉపయోగించుకునే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైజెనిక్స్ కిట్స్ ను గూడెం లోని మహిళలకు అందించారు. అదేవిధంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు తంగిరాల రామిరెడ్డి, మార్కాపురం భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శీలం రామకృష్ణారెడ్డి, ఐటి కోఆర్డినేటర్ రూపేష్, గ్రామ సేవ ఇన్చార్జి కసెట్టి బిక్షన్, మెడికల్ కోఆర్డినేటర్ రమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదయ్య, ఉపాధ్యాయురాలు బి ప్రమీల, భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరం

### భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు పొట్టి శ్రీరాములు
### ఆ మహనీయుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి
### జిల్లాకు ఆ ధన్యజీవి పేరు పెట్టడం మనందరికి గర్వ కారణం
### కలెక్టర్ ఆనంద్
### ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)

ఆంధ్ర రాష్ట్ర సాధనకు తన ప్రాణాలను పణంగా పెట్టిన పొట్టి శ్రీరాములు త్యాగాలు చరిత్రలో అజరామరంగా నిలిచి ఉంటాయని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆదివారం ఉదయం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద గల శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్య తేజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాలు అజరామరమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో దేశంలోనే గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆ మహనీయుని పోరాటస్ఫూర్తితోనే మనదేశంలో భాష ఆధారంగా అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. స్వాతంత్ర్య భారతావని ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు కూడా అన్ని రాష్ట్రాలు వారి వారి సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ ఎటువంటి వివాదాలు లేకుండా ఐక్యతగా ఉండడానికి ప్రధాన కారణం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే అని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు గారు మన జిల్లా వాసి కావడం మనందరి గర్వకారణమన్నారు. అమరజీవిని స్మరించుకోవడం, నివాళులర్పించడం మనందరి బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర అవతరణకు, దేశ స్వాతంత్ర్య సమరంలో ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయమని, ఆయన స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, పలువురు ఆర్యవైశ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ పార్టీ




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, మార్చి 16)

ఎస్ వి ఎస్ ఎస్ సి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఆదివారం మొదటి బ్యాచ్ ఎన్ సిసి క్యాడే ట్స్ సి సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా వాళ్లకు వారి జూనియర్స్ ఫేర్వెల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ ఎస్ ఎల్ బి శంకర్ శర్మ క్యాడెట్స్ ఉద్దేశించి మాట్లాడుతూ మీరు సాధించిన సి సర్టిఫికెట్ తో పాటు సమయపాలన మరియు క్రమశిక్షణ ను పాటిస్తూ జీవితంలో మంచి పౌరులుగా ఎదగాలని, మంచి ఉద్యోగాలు సాధించి స్థిరపడాలని కోరారు. మీరు మీ జూనియర్స్ కి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఎన్సిసి ఆఫీసర్ మేజర్ జె సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మీరు సాధించిన సి సర్టిఫికెట్‌తో ఉన్నత చదువులను చదవాలని, ఆర్మీలో స్పెషల్ రిక్రూట్మెంట్ కి హాజరు కావచ్చునని తెలిపారు. అన్ని పోటీ పరీక్షలకు ఈ సర్టిఫికేట్స్ ను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగభూషణరావు, శరత్ బాబు, డాక్టర్ సి సల్మా, యామిని పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఎన్.సి.సి.లో వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చివరగా క్యాడే ట్ లోహిరిని వందన సమర్పణ చేయగా జాతీయగీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

# అద్భుతంగా మాలల కళాజాతర











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)

మాలమహాసభ ఆధ్వర్యంలో ఒంగోలు నెల్లూరు మున్సిపల్ ప్రాంగణంలో మాలల కళాజాతర ఆదివారం అద్భుతంగా సాగింది. ముందుగా హెచ్‌సిఎం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కళా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాకారుల ప్రదర్శనలు అద్భుతంగా సాగాయి. మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కళా ఉత్సవాలలో ప్రజావాగ్గేయ కారులు గోరేటి వెంకన్న, మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్, ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు చప్పిడి వెంగలరావు, కన్వీనర్ దండాల కృష్ణ, ప్రజా గాయకులు నూకతోటి శరత్‌బాబు, ప్రొఫెసర్ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా వచ్చిన చైతన్య కళామండలి బృందం అంబేద్కర్ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో మాలకన్నమ దాసు ఖడ్గం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.













# అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది

**భయం నా బ్లడ్‌లో లేదు**

**నేనేంటో, నా మనస్తత్వం ఏంటో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబులకు తెలుసు**

**నన్ను నమ్ముకున్న వారి కోసం అహర్నిశలు కష్టించి పనిచేస్తా..**

**గతంలో నన్ను ఓడించడానికి పనిచేసిన వారే నాపై అబాంధాలు వేస్తున్నారు**

**జరిగే పరిణామాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారనేది**

**నాయకులు గుర్తుంచుకోవాలి**

**నేను ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నా**

**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 16)**

అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం తెదేపా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కొందరు తనకు బీ.ఫారం కూడా రాదని కొన్ని పత్రికల్లో ప్రచారం చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన 8 నెలల కాలంలోనే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛంద్రలో భాగంగా కందుకూరు వచ్చినప్పుడు నియోజకవర్గంలోని 19. పంచాయితీలకు తాగునీరు కోసం విన్నపాన్ని అందించగా, తక్షణమే ముఖ్యమంత్రి 22 కోట్ల రూపాయలు అప్రూవల్ ఇచ్చారన్నారు. కందుకూరు మున్సిపాలిటీ కూడా చంద్రబాబు నాయుడు 50 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీకి కట్టుబడి రెండు రోజుల క్రితమే తొలి విడతగా 5 కోట్లు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. కొండముడుసు పాలెం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి కూడా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో అప్రూవల్ వచ్చిందన్నారు. సిటిఆర్ఐ నుండి వాసవి నగర్ వరకు రోడ్డు విస్తరణ త్వరలో జరుగుతుందన్నారు. 8 కోట్లతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, నియోజకవర్గంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్. కింద  27 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 120 మందికి సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులు అందజేసి, రాష్ట్రంలోనే అగ్రస్థానంలో తమ నియోజకవర్గం ఉందని ఎమ్మెల్యే ఇంటూరి చెప్పారు. రామాయపట్నం పోర్టు విషయాలు మాట్లాడుతూ గత ప్రభుత్వ తప్పిదాల వల్ల అక్కడి నిర్వాసితులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. వారి సమస్యలపై తాను జిల్లా కలెక్టర్‌కు వివరించినట్లు చెప్పారు. కర్లపాలెం ఆర్అండ్ఆర్ కాలనీ విషయంలో గత ప్రభుత్వ తప్పిదాలను ఆయన దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం నిర్వాసితులకు సముచితమైన ప్యాకేజీని ఇస్తుందన్నారు. ఇంత అభివృద్ధి జరుగుతున్న కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో తనకు వ్యతిరేకంగా తనంటే గిట్టని వారు అవాస్తవాలతో ప్రచారం చేయిస్తున్నారని, దీనికి కాలమే సమాధానం చెబుతుందని, భయమనేది తన బ్లడ్‌లోనే లేదని కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో తిరుగులేని శక్తిగా మలచి, 2029 ఎన్నికలకై ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తానని ఎమ్మెల్యే ఇంటూరి ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు.

# అమరజీవి విగ్రహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)**

అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నెల్లూరు సిటీ ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్ నందు వారి విగ్రహానికి పూలమాలలు లేసి ఘన నివాళు లర్పించారు జనసేన నాయకులు.  తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అనుకున్న ఆశయం కోసం ప్రాణత్యాగానికి కూడా లెక్కచేయకుండా  జాతిపిత శ్రీ మహాత్మా గాంధీ  అనుసరిస్తూ సత్యం,అహింస మార్గాలుగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సైతం మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు,ఆదర్శ మూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ జనసేన పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని ముందుకు నడిపిస్తూ దేశం గర్వించదగ్గ 100 మంది నాయకుల్ని రాష్ట్రాన్నించి ఇస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్    ఆశయ సాధనకు కలిసికట్టుగా పనిచేస్తామని... శ్రీరాములు గారి త్యాగ సారాన్ని ముందుకు నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,సిటీ నాయకులు గుర్రం కిషోర్ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,యాసిన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించాలి

## యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 16)**




నేటి  నుంచి జరగబోవు పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పది పరీక్షలకు హాజరవుతున్న యువ విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలిపారు. పది పరీక్షలు మీ విద్యా ప్రయాణంలో కీలకమైన మైలురాయి మీ దృష్టిని కేంద్రీకరించండి, కష్టపడి చదవారు అదే స్ఫూర్తితో పరీక్షలు రాయండి , మీ సమయాన్ని తెలివిగా ఉపయోగించండి. మీపై మీరు దృఢ నమ్మకం ఉంచుకోవాలన్నారు. తద్వారా విజయం మీకు వరిస్తుందన్నారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఇంతకాలం మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయమని, ప్రశాంతంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులందరూ  సమయాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చక్కగా రాసి తమ ఫలితాలతో పాఠశాలకు,  ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

# వైసీపీ 14వ డివిజన్ ఇంచార్జిగా కొండమరెడ్డి గిరిధర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)**

నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో  14 డివిజన్ ప్రజల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి  14 వ డివిజన్ వైసీపీ ఇన్‌చార్జిగా కొండమరెడ్డి గిరిధర్ రెడ్డి ఎంపిక చేసినట్లు ప్రకటించారు.  గిరిధర్‌రెడ్డి ఎంపిక చేసినట్లు ప్రకటించడంతో డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలువురు నాయకులు మాట్లాడుతూ గిరిధర్‌రెడ్డి డివిజన్ ఇంచార్జ్‌గా నియమించడంతో డివిజన్ ప్రజల్లో నూతన ఉత్సాహం ఏర్పడుతుందన్నారు. గిరిధర్‌రెడ్డితో కలిసి వైసీపీ బలోపేతం దిశగా తామంత సేవలందిస్తామని తెలిపారు. డివిజన్లో ప్రజలకు అండగా  ఉంటూ వైసీపీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా పనిచేస్తానని గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలకే కూటమి ప్రభుత్వం పని అయిపోయిందన్నారు. ఈరోజు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ప్రజాగ్రహానికి లోనయ్యాడని తెలుగుదేశం పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీవస్తేనే మళ్లీ మంచి రోజులు వస్తాయని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఈ రాష్ట్రానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే ప్రజల కష్టాలు తీరుతాయన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా వినిపిస్తుందన్నారు. పార్టీకి కష్ట కాలంలో సేవలందించిన  వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరిని జగన్మోహన్ రెడ్డి  వారి సేవలను ప్రత్యేకంగా గుర్తు పెట్టుకొనున్నారని తెలిపారు. ఈ రాష్ట్రంలో మళ్లీ  ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే అధికారమని జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని ఎలాంటి కష్టం వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు. 14వ డివిజన్ ఇన్చార్జిగా  డివిజన్ నాయకులు, ప్రజల అభీష్టం మేరకు  గిరిధర్ రెడ్డి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. డివిజన్‌లో గిరిధర్ రెడ్డి ఉత్సాహంగా పనిచేసిపార్టీని ప్రతి గడపకు చేరవేస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. డివిజన్లో ప్రతి ఒక్కరూ గిరిధర్ రెడ్డికి సహాయ, సహకారాలు అందించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని చంద్రశేఖర్ రెడ్డి  సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు ఉమా మహేష్, వైసీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్ధిక్    మాజీ ఏఎంసీ చైర్మన్ పేర్నెటి కోటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, సగిలి జయరామిరెడ్డి, కె ప్రసాద్‌రెడ్డి, బిజీ వేముల పిచ్చిరెడ్డి, ఎం దశరథరామిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తిరుపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి సుబ్బారెడ్డి, అశోక్, శ్రీనివాసరెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎంపీని కలిసిన పలువురు టీడీపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**



ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఇటీవల హార్ట్ బైపాస్ ఆపరేషన్ చేయించుకున్న నేపథ్యంలో చెన్నైలోని మాగుంట శ్రీనివాసులురెడ్డి గృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆదివారం పలువురు టీడీపీ నాయకులు చైన్నైలోని ఆయన స్వగృహంలో బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి త్వరగా



ఆరోగ్యం కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఎంపిని కలిసిన వారిలో గోగినేనివారిపాలెం రిటైర్డ్ జూనియర్ కాలేజీ లెక్చరర్, టిడిపి నాయకులు బిఎల్ లక్ష్మీ నరసింహమ్, తదితరులు ఉన్నారు.

# ప్రకాశం జిల్లాలో డ్రోన్ నిఘా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 16)**

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయాలని లక్ష్యంగా డ్రోన్ కెమెరాలతో క్షేత్రస్థాయిలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా ఏర్పాటు చేయటం జరిగింది. నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్‌లతో నిఘా పెట్టి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు జిల్లా పోలీసులు అడ్డుకట్టు వేస్తున్నారు. పలు పోలీస్ స్టేషన్లో  పరిధిలో పట్టణ, చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం,పేకాట, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, జూదం తదితర నేరాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ, ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

# విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

## ఏపి మారటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య

**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 16)**



నేటి నుంచి జరగబోవు పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య  ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదివారం సత్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఇంతకాలం మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయమని, ప్రశాంతంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులందరూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చక్కగా రాసి తమ ఫలితాలతో పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

# ఒంగోలు ఎంపీకి దామచర్ల సత్య పరామర్శ



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 16)**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని చెన్నైలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాగుంట ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోని ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజాసేవ చేయాలని సత్య ఆకాంక్షించారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కృషి పట్టుదలకి నిదర్శనం అమరజీవి

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య


**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 16)**

ఆంధ్ర రాష్ట్ర అవతరణలో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమేనని ఆంధ్ర రాష్ట్ర అవతరణని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్మాణ కమిటీ అధ్వర్యంలో ఆదివారం జరిగిన 124వ జయంతి కార్యక్రమంలో దామచర్ల సత్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసుకున్న గొప్ప త్యాగి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. తెలుగు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా నంబర్ వన్ గా నిలవాలన్నదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. అమరజీవి ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులను స్వాగతించి పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు యువనేత నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ పూర్ణచంద్రరావు, అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, సెక్రటరీ, ట్రెజరర్ వి కృష్ణరావుతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. అనంతరం తమిళనాడులో తెలుగు భాషకు కృషి చేసిన అధ్యాపకులను ఏపీ మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య సన్మానించారు.









## ఇఫ్తార్ విందు ఆధ్యాత్మికతకు చిహ్నం

### ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తాటిపర్తి







**(షణ్ముఖ వెలుగు, పుల్లచెరువు, మార్చి 16)**

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి,ఆధ్యాత్మికతను ప్రతీకగా నిలుస్తాయని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం చాపలమడుగు సర్పంచ్ సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండల కేంద్రంలో మసీద్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యర్రగొండపాలెం ఎమ్మెల్యే,వైసీపీ అధికార ప్రతినిధి తాటి పర్తి చంద్రశేఖర్ వైసీపీ నాయకులతో కలసి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటి పర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉండే ముస్లీం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. సోదరులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కొర్లకుంట్ల జానకి రఘు, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్తిరెడ్డి, నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కుందూరు ఉమామహేశ్వరరెడ్డి, మల్లాపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములు, మల్లపాలెం సర్పంచ్ ఆవుల రమణారెడ్డి, వైసిపి నాయకులు ఉడుముల శ్రీనివాస రెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, యల్లారెడ్డి రోసిరెడ్డి, కాశీంవలి, షేక్ యూసఫ్, ఖాసిం వలీ, లక్ష్మా నాయక్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 16)**

పదో తరగతి పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి రవిచంద్రబాబు తెలిపారు. పదో తరగతి పరీక్షల కోసం మొత్తం మూడు సెంటర్లను ఏర్పాటు చేశామని మండల కేంద్రమైన పొన్నలూరులో రెండు సెంటర్లు ఏర్పాటు చేశామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, విప్పగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక సెంటర్ ఏర్పాటు చేశామని, మండలంలో మొత్తం 379 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు ఆయన చెప్పారు. వీరిలో పొన్నలూరు ఉన్నత పాఠశాలలో 170 మంది, జూనియర్ కళాశాలలో 116 మంది, విప్పగుంట ఉన్నత పాఠశాలలో 93 మంది పరీక్షలు రాయబోతున్నట్లు ఆయన తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 గం, నుండి మధ్యాహ్నం 12:30 గం. వరకు జరుగుతాయని, పరీక్ష కేంద్రాలలో అనుమతించటానికి 30 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# టీడీపీలో చేరిన వైసిపి సీనియర్ నాయకులు తానికొండ శ్రీనివాసులు

### పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఇంటూరి

### టిడిపి సిద్ధాంతాల బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతా తానికొండ శ్రీనివాసులు

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 16)**

కందుకూరు పట్టణంలో గుర్రం వారిపాలెం నకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు తానికొండ శ్రీనివాసులు వైసీపీని వీడి ఆదివారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైసీపీని వీడి టీడీపీలోకి చేరుతున్నారని అన్నారు.







తానికొండ శ్రీను మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లను గజమాలతో ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలిపి మిఠాయి తినిపించారు. శ్రీను 2004 నుండి కాంగ్రెస్ అనంతరం వైసిపి గట్టి నాయకునిగా నిరంతరం ఆ పార్టీ బలోపేతానికి శ్రమించారు వార్డు అధ్యక్షుని స్థానం నుండి కాంగ్రెస్ వైసీపీలో పదవులు అందుకున్నారు నిరంతరం నిజాయితీగా పనిచేయటం ఆయన మనస్తత్వం అనే పేరు ఉంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుల పొడపాటి నరసింహం, మాజీ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు ,గుర్రం మాల్యాద్రి ,వడ్లమూడి సురేష్, టిడిపి నాయకులు చదలవాడ కొండయ్య, బత్తిన వెంకయ్య,షేక్ మూస, చనుమోలు శ్రీధర్, బల్లిపల్లి మాల్యాద్రి గుర్రం మల్లికార్జున అత్తోటి మధుతదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులకు పేరుపేరునా అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 16)**

అశేష ప్రజాదరణతో విశిష్టంగా జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభకు తరలివచ్చిన మద్దతు దారులకు,దానికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన జనసేన నాయకులకు,వీర మహిళలకు పేరుపేరునా అభినందనలు తెలుపుతున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. పటిష్టమైన ఆశయాలతో సైద్దాంతిక సిద్ధాంతాలతో నడుస్తున్న పవన్ కళ్యాణ్ లక్ష్యాలు ఏమాత్రం మారలేదన్నారు. దేశం మొత్తం మనదే ఏ వర్గానికి అన్యాయం జరిగినా స్పందించడం ప్రతి భారతీయుడికి హక్కే. ఉత్తరాంధ్ర దేశం దక్షిణాంధ్రప్రదేశ్ అని విడగొట్టే శక్తులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం అని తన ఆశయాన్ని బాటంగా చెప్పిన పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కృషి చేస్తామని కిషోర్ గునుగుల జిల్లా పర్యవేక్షకులు పేర్కొన్నారు. ఏపి టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో పిఠాపురంలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదములు తెలుపుతూ జిల్లా కార్యాలయం,గోమతి నగర్‌లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. వారు మాట్లాడుతూ మునపెన్నడు లేని విధంగా జిల్లా అభిమానానంతా ఒక తాటి పై నడిపించిన జిల్లా ఇంచార్జ్ వేములపాటి అజయ్ ప్రత్యేక అభినందనలు అని తెలిపారు. గత 12 సంవత్సరాల్లో మనుపెన్నడు లేని విధంగా దాదాపు 50 బస్సులు 100 కారులు మిగిలిన ప్రయాణ మాధ్యమాల ద్వారా జనసేన పార్టీ ఆవిర్భావ సభకు నెల్లూరు నుంచి చేసిన ప్రజలకు అందుకు వారికి ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులకు పేరుపేరునా అభినందనలు అన్నారు. పిఠాపురం నలుమూలన నెల్లూరు జనసేన నాయకులు,సైనికులు కనిపించారు. అభిమానాన్ని ఒక తాటి మీదకు తెచ్చి అందరికీ ఉపయోగపడే విధంగా బస్సు సౌకర్యాలు ఏర్పరిచిన పెద్దలకు పేరుపేరునా నమస్కారాలన్నారు. ఇదే ఐక్యమత్యంతో రానున్న రోజుల్లో జనసేన పార్టీని నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీని మహాశక్తిగా తయారు చేస్తామన్నారు. సమాజంలో మార్పుకు అనుకున్న లక్ష్యం సాధించేందుకు అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరం నడుచుకుంటామని తెలిపారు.



# భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేసిన మహనీయుడు

## అమరజీవి పొట్టి శ్రీరాములుని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 16)**

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కృషిచేసిన వ్యక్తి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని, అటువంటి మహనీయుని జయంతి కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు పట్టణంలోని వెంకటనారాయణ బజార్ వద్ద ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఇంటూరు నాగేశ్వరరావు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని అమరజీవి పొట్టి శ్రీరాములు 56 రోజులు నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన మహనీయులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. అమరజీవి వర్ధంతి జయంతి కార్యక్రమాన్ని అధికారకంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్యులకు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతులు మీదుగా అల్పాహారం పంపిణీ చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటుకు, విగ్రహం వద్ద ఫ్లాష్ లైట్ ఏర్పాటు చేసినందుకు, బ్యాంకు బజార్ వాసుల కోరిక మేరకు అడిగిన వెంటనే కల్వర్టు నిర్మించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని నగర ఆర్యవైశ్యుల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి స్టీల్ రైలింగ్ వేపించినందుకు, ఆర్యవైశ్యుల స్మశానా వాటిక అభివృద్ధికి విరాళాన్ని అందజేసిన గుర్రం శింగయ్య, ఇస్కాల ప్రతాప్ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు, కాంస్య విగ్రహ దాతల కొంజేటి రవికుమార్, కొత్త వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, మురారి శెట్టి సుధీర్ కుమార్, చక్కా వెంకట కేశవరావు, కోటా కిషోర్ బాబు, గుర్రం సింగయ్య చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, మంచిరాజు మురళీమోహన్, ఇతర నగర ఆర్యవైశ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గునుపూడి సుబ్బారావు (జిసి) కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 16)**

ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గునుపూడి సుబ్బారావు, వరలక్ష్మమ్మల మనవరాలు, వాసవి కళ్యాణ సదన్ అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు(జిసి) సునీత దంపతుల ఏకైక కుమార్తె యామిని, వెంకట ఆశిష్‌ల వివాహ మహోత్సవ వేడుకలు శనివారం రాత్రి పట్టణంలోని వాసవి కళ్యాణ సదన్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాధవి దంపతులు, గునుపూడి మధుసూదన్‌రావు దంపతులు, ఏపి టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జంకె వెంకటరెడ్డి, అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, పొదిలి మండల, పట్టణ టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, శివాలయం మాజీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ జడ్పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, యాసీన్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లిఖార్జున, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, డివి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాం సాహెబ్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఆర్‌ఎంపి వైద్యులు యర్రం వెంకటరెడ్డి, సిసికెఆర్ శ్రీనివాసరెడ్డి, పొదిలి పట్టణంలోని ఆర్యవైశ్య నాయకులు, టీడీపీ, వైసీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఎలక్ట్రిక్ షాపు ప్రారంభించిన మంత్రి డోలా





**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 16)**

కొండపి-పొదిలి రోడ్డులో హేమ సహస్ర ఎలక్ట్రికల్ శానిటరీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన షాపుని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షాపులో గృహాలకు అవసరమైన కరెంట్ సామాన్లు షో లైట్లు , మధ్యతరగతి వాళ్లకి ధరలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని షాపు యజమానికి తెలిపారు. ఈ షాప్ ప్రారంభోత్సవానికి మండల నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఫోటోలు పెడుతూ అసభ్యకర పదజాలంతో దూషిస్తున్న భార్యాభర్తల పై కేసు నమోదు

**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 16)**




కంభం పట్టణంలో పాత్రికేయులు (విలేకరుల) పై వ్యక్తిగతంగా దూషిస్తూ సోషల్ మీడియాలో వారి ఫోటోలతో సహా పెట్టి దూషిస్తున్న ఓ మహిళ, ఆమె భర్త పై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంభం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఎస్ఐ నరసింహారావు కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో నిబంధనలను అతిక్రమించి వ్యక్తిగతంగా దూషించటం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటివి చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ తెలిపారు.